దీపం పొరుగింటి గోడమీద పడుతూందని కిటికీలు మూసుకుంటారు. తమకు గాలిరాక చచ్చినాసరే! వాళ్ళకి కాంతి-తమకాంతి స్వంతం యక్కరలేక మిగిలిందిమాత్రం యింకోళ్ళకెందుకు పోవాలి? కొందరు దీపమే ఆర్పుకుంటారు. ఛీ పాడులోకం. మళ్ళీ యందమంటే మొగాళ్ళకి ఎంత కక్కుర్తి-కంటబడితేచాలు' యంటుంది ఆరుణ తనస్వేచ్ఛని ఆటంకపరచిన వారిని తిడుతూ-'మగవాడు, ధీరుడు, బలశాలి నాకోసం బాధపడుతో ప్రాధేయపడితే భరించలేను-వాళ్ళనిచూస్తేనే పరమయసహ్యం-కానీ వాళ్ళనించి యేదో గొప్పగా యీపాడుశరీరాన్ని దాచుకుంటే నామీద మరింత యసహ్యం' యంటుంది.

'ఒకరహస్యం చెపుతా-నేనింతవరకూ ఎవరినీ ప్రేమించలేదు. ఇప్పుడు తరుచుకు చూసుకుంటే నాహృదయంలో గొప్ప ప్రేమ వుంది-ప్రేమించాలనే ఆశ యపారంగా ఉంది, అందువల్లనే యివన్నీ-కానీ నాఆదర్శమే ఉన్నతం-పురుషుడొక్కడే నాకలల్లో బ్రతుకుతున్నాడు. నాకేసి చేతులు జాస్తో! మనుష్యత్వాన్ని యతిక్రమించాలని ప్రయత్నిస్తారు-కానీ చాతకాదు. శరీరం ఒక్కటే ప్రేమసాధనం-ఏ నీచుడైతే నేం?' యంటుంది చివరిసారిగా నిష్క్రమిస్తూ.

అంతే యీనాటివకూ ఎవరికీ కన్పించలేదు అరుణ-

'అరుణ చచ్చిపోలేదు-ఇంకా మబ్బులో, చిన్నబిడ్డల లేత మడమలమీద, ప్రియురాలి పెదవిమీద. రోజా రేకుల్లో, పద్మాలనడుమ-ఎక్కడో-వుందనీ దేహానికీ శృంగార భావాలకీ స్వర్గద్వారాలు తెరిచినట్లే ఆత్మకు, ఆధ్యాత్మిక సందేహాలకీ, ఎప్పుడో యే ఆశ్రమంనించో స్వర్గద్వారాలు తెరుస్తుందని నమ్మకం' యంటారు చలం,

# - తీరని కోరిక -

♦ రచన. కుమారి ఎ. వెంకటరత్నం ♦

శాంతస్వరూపుడులాగ ఆరోజు సముద్రం ప్రశాంతంగా ప్రవహిస్తున్నది. చీకు, చింత్యాలేని సహృదయుడులాగ నీలాకాశము నిర్మలంగాయుంది. సాయంత్రపు చల్లదనాన్ని అనుభవించడానికి ప్రజానీకము సముద్రపు టొడ్డునకువచ్చి చేరేరు.

ఆ చల్లదనాన్ని, తమ జీవితాలకుకూడా కావాలన్నట్లు; అప్పుడే ఆ యొడ్డుననున్న యిసుక తిన్నెలపైకి, వేణు, రాధ ప్రవేశించేరు. ప్రకృతిని చూస్తూ ఊహాలోకములోనున్న వేణుని గమనించిన రాధ,

'బావ! బావ! ఓ బావ!! అని చెవిదగ్గరగా వచ్చి పిలిచింది.

'ఓ!! ఎందుకు రాధ' అని కనుబొమ్మలు ముడిచేడు వేణు.

'పిలుపుకూడ వినిపించనివ్వకుండ, ఆమదిలో కలవరపెడుతున్న వింత...ఏమిటో తెలుసుకోవచ్చా!' అని భుజంమీద చెయ్యివేసింది రాధ.

'నన్నడుగుతావేం? దానినే అడుగు' అని చిలిపిగా సమాధానమిచ్చేడు వేణు.

'ఎవరిని?' అని తెల్లబోయింది.

'ఇంకెవరిని! మనస్సుని' అని చిరునవ్వు విసిరేడు.

'ఫో! ఎప్పుడు యింతే కొంటిబావ!! అని, అలలుగా వస్తున్న సముద్రపు కెరటాలుదగ్గరకువెళ్లి ప్రకృతి సౌందర్యాన్ని తిలకిస్తున్న రాధని వెనువెంటనే చేరేడు వేణు.

'కోపమా రాధ!' అని కళ్ళల్లోకిచూచి అడిగేడు.

'లేదు వేణు' అని గలగల నవ్వింది రాధ.

'అరె!! అరె!! ఎందుకంత నవ్వు.

'అబ్బే ఏంలేదు బావ, కాలచక్రం ఎంత త్వరగా తిరిగిపోయిందో చూడు, లేకపోతే...' అనగానే వేణు, రాధమాటలను అందుకొని,

'లేకపోతే! యీవేణు, యీరాధను యింతత్వరగా చేరగలడా!' అని బుగ్గమీద చిటికివేశాడు వేణు.

అప్పటికే సూర్యుడు అంతిమయాత్ర సాగిస్తున్నాడు,

పక్షులు తిరిగి తమతమగూళ్ళను చేరుకుంటున్నాయి, పున్నమిచంద్రుడు ప్రపంచానికి వెలుగును ప్రసాదించడానికి కొండకోననుండి పైకి వస్తున్నాడు. పట్టణం తన శోభని వెలిబుస్తున్నది. వేణు, రాధ బాటపైకివచ్చి టాక్సీని పిలిచి యింటిదారి పట్టేరు,

♦ ♦ ♦

'అత్తయ్యా, అత్తయ్యా!' అంటూ కేకేసి గాబరాగా రావడము రాజ్యలక్ష్మికి కొంత ఆశ్చర్యము, భయముకూడ కలగటములో సందేహము లేదు.

'ఏం జరిగింది వేణు' అంటూ వస్తూన్న వేణుని చూసి అడిగింది రాజ్యలక్ష్మి.

'ఏం లేదత్తయ్యా చిన్న శుభవార్త. చిన్నదేం లే, పెద్ద శుభవార్తే' అంటూ చేతిలోని కవరును విప్పడానికి సిద్ధమయ్యేడు.

'అబ్బా! చిన్నప్పటినుంచి ఒక టేశోధ, చిన్నేమిటి, పెద్దేమిటి శుభవార్తన్నావుగా! మరి చెప్పు వేణు'అంటూ చెప్పబోయేవార్త యెటువంటిదా అనీ యెదురు చూస్తూ నించుంది.

'సరే, చెప్తాను అత్తా! చెప్పింతరువాత నేను చెప్పే శుభవార్తకి, నీప్రతిఫలం? అంటూ కవరులోని యుత్తరాన్నితీసి చదవడం ప్రారంభించేడు.

అమ్మగారికి నమస్కారములు:

నేను హైద్రాబాద్ కులాసాగా చేరుకున్నాను. నాన్నగారి స్నేహితులయిన రఘురామయ్యగారింట్లో దిగేను. ఇక్కడకు చేరిన కొద్దిరోజులకే, రఘురామయ్యగారు పనిచేస్తున్న ఆఫీసులోనే, 'ఇంటర్యూకి' పిలవడము, పిలిచిన కొద్దిరోజులకే ప్రవేశించమని ఆర్డరు పంపడము అంచెలంచెడుమీద జరిగిపోయిందమ్మా! నిన్ననే ఉద్యోగములో ప్రవేశించినాను. ఈ నా శుభవార్త చెల్లికి, బావకు తెలియపరచు.

'రవి'

అని ముగించేడు వేణు.

'నారవికి ఉద్యోగమయిందా!' అని యుప్పొంగిపోతున్న రాజ్యలక్ష్మిని వేణుచూసి,

'బావకు ఉద్యోగమయిందన్న సందడిలో నన్ను, నా ప్రతిఫలంగురించి మరచిపోయినట్లున్నావు అత్తయ్యా' అని చదివినఉత్తరాన్ని తిరిగి కవరులో పెట్టాడు.

'ఓ నీకు ప్రతిఫలం కదూ వేణు' అంటూ దగ్గరలో టేబుల్ మీదయున్న రాధ ఫోటోను తీసి వేణు చేతిలో పెట్టి, వేణు చేతిలోయున్న కవరుతీసుకొని సంతోషంతో వెళ్ళిపోయింది రాజ్యలక్ష్మి.

అత్తయ్య యిచ్చిన ప్రతిఫలానికి చిరునవ్వులు నవ్వుకున్నాడు. రాధ ఫోటోను హృదయానికి అద్దుకొని, 'రాధ నా...' అని కలవరించేడు వేణు.

♦ ♦ ♦

ఉదయాన్నే సూర్యుడు ఉదయించడం, ఆలస్యంగా నిద్రనుంచి లేచేవారిని మేల్కొల్పడానికి కాబోలు— అన్నట్లు లేత కిరణాను కిటికీగుండా వేణుముఖాన్ని తాకాయి.

'మహానుభావుడు అప్పుడే ఉదయించేడు' అని గొణిగి నిండుగా ముసుకుతన్నేడు. కొంతసేపటికి రాధ ఆ గదిలోకివచ్చి చూసింది. వేణు యింకా లేవలేదు. గడియారందిక్కు చూసింది. ప్రపంచంతో సంబంధంలేనట్లు ముల్లులు తిరుగుతూ, 7 గం. చూపిస్తున్నాయి.

'బావ! యెంత పొద్దెక్కిపోయిందో చూడు' అని వేణు భుజంమీద తట్టింది.

'ఊఁ' అని తిరిగి మరొకప్రక్కకి తిరిగి పడుకున్నాడు.

'లే బావ! అని గోముగా పిలుస్తూ, ముసుగుని తొలగించింది.

చిరుకోపంతో లేణు, చటుక్కునలేచి, కళ్లు విప్పి చూసి నిర్ఘాంతపోయేడు.

రాధ! నిండైన విగ్రహం, దేవతలను మరిపించిన భూదేవత అలా తదేకంగా చూస్తున్న వేణునిచూసి,

'ఏమిటిబావ, అలా చూస్తున్నావు. నిన్న చెప్పేనుగా, యీరోజు నా పుట్టినరోజని. అందుకే ఉదయాన్నే వచ్చేను; మనసారా దీవించు బావ' అని పాదాలమీదకు వంగింది.

'శీఘ్రమే మనోవాంఛ ఫలశిద్ధిరస్తు' అని కంఠస్తా పెట్టినవాటిని వర్ణించి రెండు భుజాలుపట్టుకొని లేపేడు వేణు.

వేణు చల్లని నిండైనమనస్సుతో దీవించిన దీవెనకు రాధమనస్సు వేయితంతులు ఒక్కసారి మ్రోగినట్లు మ్రోగింది. బావ దేవుడని హృదయం విప్పిచెప్పింది. ఎన్నడులేని క్రొత్త అనుభూతిని నాడు కలిగినటు కలవ

రించింది. ఇంతలో తల్లి పిలుపు వినబడి తుర్రున పక్షిలాగ వెళ్ళిపోయింది.

రాధ వెళ్ళినదిక్కు గా, తదేకంగాచూస్తు ఆలోచనా నిమగ్నుడైయున్న వేణుని, అప్పుడే వచ్చిన రాజ్యలక్ష్మి చూసి, చిరునవ్వు నవ్వుకొని, 'నీగురించి 'చంద్రం' వచ్చేడు వేణు' అని చెప్పి వెళ్ళిపోయింది.

నిజంగా చంద్రానికి వేణుయన్న, వేణుకి చంద్రం యన్న అమితమైన అభిమానం. ఇద్దరు మిత్రులయినా, తోబుట్టిన అన్నదమ్ముల్లాగ మెలుగుతూ, యొకరికివచ్చే ఆపదలను యింకొకరు ఆదుకొంటూ, లోకంలో మంచిని సంపాదించేరు. స్నేహానికి అర్థము తెలియనివారు వీరివద్ద నేర్చుకున్నారంటే సందేహము లేదు, కదూ!

'ఏంరా! యింతప్రొద్దున్నే వచ్చేవు' అని యొకసారి ఆవలించేడు వేణు.

'చాలా బాగుందిరా ణు! రాధ పుట్టినరోజని నిన్న చెప్పి ఉదయాన్నే...అన్నమాటలను అర్థోక్తిలో ఆపి,

'ఇంతకీ రాజావారు యిప్పుడే లేస్తున్నట్లు వున్నారు' అని చిరునవ్వు నవ్వాడు చంద్రం.

'ఓ మై ఘాడ్, ఆసంగతే మరిచేను. ఉదయాన్నే రాధవచ్చి లేపి, చెప్తేకాని జ్ఞాపకం రాలేదురా, అని చంద్ర భుజంతట్టేడు వేణు.

ఇంతలో రాధ, కప్పులతో కాఫీ తీసుకొనివచ్చింది. కాఫీకప్పు చూసినతక్షణమే, వేణుకి ఆనాటి దినచర్య ప్రారంభించలేదని తెలిసి, కాఫీకప్పు తీసుకోమని చెప్పి నాటి దినచర్యకి నాంది పలికేడు. కాఫీకప్పును అందుకున్న చంద్ర 'థాంక్స్' అని చెప్పేడు.

'నో మెంక్షన్ ప్లీజ్' అని చిరునవ్వు నవ్వింది రాధ.

కొంతసేపు ఆగదిలో నిశ్శబ్దము తాండవమాడింది, నిశ్శబ్దాన్ని చీలుస్తూ-

'ఏంరా! ఎలాగుంది కాఫీ' అని అంటూ కాఫీకప్పుతో ప్రత్యక్షమయేడు వేణు.

'కాఫీకేం! బ్రహ్మాండంగా వుంది' అని ఆకరి పీల్పు తీల్చి కప్పుని బల్లమీద యుంచేడు.

'అయితే, ఇంతకీ ఈరోజు కాఫీ పెట్టింది ఎవరనుకున్నావు' అని అడిగేడు వేణు.

'ఇంకెవరు రాధ అయింటుంది. అయితే నీపెళ్ళిలో మాకు యిటువంటి కాఫీ యిప్పించగలనంటావు' అని ఓరగా రాధవేపు చూసేడు వేణు.

చంద్రం జవాబుకు ఎదురు చూడకుండా,

'ఇంతకీ చంద్ర పెళ్ళి ఎప్పుడు బావ' అని చిన్నగా నవ్వుతూ అడిగింది.

'అరె, నీకు తెలీదా! వాడిపెళ్ళిచూపులకే నేను వాడు కలిసే వెళ్తున్నాము అని కాఫీ ముగించేడు.

'అయితే త్వరలోనే వివాహమన్నమాట' అని అన్నది రాధ.

తన వివాహంగురించి వేణు రాధ మాట్లాడుకుంటూ వుంటే కొంచెం సిగ్గుచెందేడు చంద్రం. ఇక అక్కడ వుంటే ఎన్నెన్నో ప్రశ్నలు వేస్తారని తెలిసి నాటి సంభాషణకి ముగింపు పలుకుతూ, మరుచటిరోజు తన పెళ్ళి చూపులకు ప్రయాణమని వ్యక్తపరుస్తూ, వేణుని తప్పకుండా రమ్మనమనిచెప్పి ఏదో యొకవిధముగా బయటపడి యింటిదారి పట్టేడు.

♦ ♦ ♦

నాడు రాధకి దేవుడులేని మందిరంలాగ, బావలేని యిల్లు చిన్నబోయింది. రాజ్యలక్ష్మి ఆమెపనులలో ఆమె మునిగిపోయింది. ఏపనిచేసినా ఏదోయొక వెలితి కన్పిస్తున్నట్లు వున్నది రాధకి. నాటికి వేణువెళ్ళి రెండు రోజులుకూడ అవలేదు, ఆలోచనానిమగ్నురాలై యున్న రాధకు వీధిలో సైకిల్ బెల్ వినబడినవెంటనే వెళ్ళి న్యూస్ పేపరు పుచ్చుకొని, చదవడానికి మనస్సుపోక, దగ్గరలోయున్న టేబుల్ మీద గిరాటువేసింది.

కాని, అంతలోనే రాధకళ్ళు యొకసారి చెదిరేయి. ఆమె కళ్ళముందు... టేబులు, అందిమీద గిరాటు వేసిన పేపరు... పేపరు మొదటిపేజీలో పెద్దపెద్ద రాక్షసుల తలకాయల్లాంటి అక్షరాలు... వాటిమధ్య ఒక పెద్ద రైలు ఏక్సిడెంటు ఫోటో కనిపించి ఆతృతను కలిగించేయి. వెనువెంటనే పేపరు చదవడం మొదలుపెట్టింది. చదువుతున్నంతసేపు శరీరమంతా చెమటలు పోశాయి. చేతిలోని పేపరు వణుకుతున్నది. ప్రపంచం తన కళ్ళముందు తిరుగుతున్నట్లు అనిపించింది. చదువుతున్న పేపరు చేతిలోంచి జారిపోతున్నది. తుదకు తెలివి తప్పుతున్న రాధ 'బావా! అని అరచి నేలకొరిగింది.

ఆ అరుపువిన్న రాజ్యలక్ష్మి ఆత్రుతతోవచ్చి రాధను చూచి మతిపోయినట్లయి, జరిగిన విషయమేమిటో తెలియక, విరజిమ్మియున్న కాగితాలనుచూసి అర్థంకాక

గుండెధైర్యంతో రాధకు తెలివి తెప్పించడానికి చికిత్స ప్రారంభించి, తదుపరి తెలివొచ్చినపిదప అసలువిషయం తెలుసుకొని నిర్ఘాంతపోయింది. చెప్పాలంటే, ఆరోజంతా రాధ ఈలోకంలో లేదనే చెప్పాలి.

మరుచటిరోజు ఉదయాన్నే పోస్టుమాన్ తెచ్చిన ఎక్స్‌ప్రెస్ డెలివరి కవరునువిప్పి చదవడం మొదలు పెట్టింది. ప్రాణంలేని జీవిలాగ.

అమ్మకి నమస్కారములు.

హైద్రాబాద్‌కి దగ్గరలోనే రైలు ఆక్సిడెంటు జరగబట్టి గాయాలు తగిలినవారిని సర్కారువారు హైద్రాబాద్ ఆసుపత్రిలో ప్రవేశపెట్టారు. ఏక్సిడెంటు అయినదగ్గిరికి వెళ్లేను. నాకళ్లని నేను నమ్మలేకపోయినాను. ఎదురుగా బావ! పెద్దగాయాలతో పడియున్నాడు. ప్రక్కన చంద్రంకూడ పడియున్నాడు. ఈవూరు ఆస్పిటల్లో స్పెషల్ డాక్టరు దగ్గిర ట్రీట్‌మెంటు యిప్పిస్తున్నాము.

నిన్ను, చెల్లిని కలవరిస్తున్నాడు. అందువలన ఈ వుత్తరం అందినవెంటనే వస్తున్నారని ఆశిస్తున్నాను.

'రవి'

ఉత్తరంలోని విషయాలను, తల్లికి సవిస్తరముగా వ్యక్తపరచి ఆరోజే యిద్దరూ ప్రయాణం కట్టారు, ఆంధ్రుల రాజధానికి.

♦ ♦ ♦

ఆనాటికి రెండురోజులయింది. ఇంకా వేణు తిరిగి ప్రపంచంలో పడలేదు. చంద్రానికి చిన్నచిన్న గాయాలు తగలబట్టి రెండురోజులకే తేరుకొని, మిత్రునిదగ్గిర వుంటూ, తమ దురదృష్టాన్ని తిట్టుకుంటూ మిత్రుడు కోలుకోవాలని లోలోన దేవుని ప్రార్థిస్తున్నాడు. రోజు వచ్చే రవితో ఆరోజు రాజ్యలక్ష్మి, రాధ కూడవచ్చేరు.

'వేణు...అని రాజ్యలక్ష్మి.

'బావ...అని రాధ.'

ఆత్రుతగా అరచి దగ్గిరగా వెళ్ళబోయేరు. వేణుకి ఎటువంటి ఆపదలేదని వారిద్దరిని వారించేడు రవి. ఇంతలో డాక్టరువచ్చి పరీక్షచేసాడు. సాయంత్రంలోపున తెలివి రావచ్చని చెప్పి, 'మీరు అతనిని అట్టే డిస్ట్రబ్ చెయ్యకండి' అని వెళ్ళిపోయేడు. ఎప్పుడు తెలివివస్తుందాయని చూస్తున్నారు అందరూ.

అలసిపోయిన భాస్కరుడు పశ్చిమాద్రిని తిరుగుతున్నాడు. రాజధాని శోభను తెలియబరుస్తూ వీధిదీపాలు వెలిగేయి. మానవాళితో రోడ్లు కలకల లాడుతున్నాయి. వస్తూ పోతున్న ట్రాఫిక్ శబ్ధాలు, భూదేవి భారం మోయలేక అరుస్తున్నట్లుగా యున్నది. కాని బయట ప్రపంచమే గురుతించనట్లు తదేకదీక్షగా వేణుని చూస్తూ కూర్చున్నారు. ఎంత గాడాంధకార చీకటి అయిన, యొక సన్నని కాంతివంతమైన వెలుగును ప్రసాదిస్తాడు భగవంతుడు, అన్నట్లుగా...

పెదిమలు కదులుతున్నాయి. కనురెప్పలు విడడానికి ప్రయత్నిస్తున్నాయి. శరీరం అటు యిటు కదుల్తున్నది. యీసమయములో రాధ కళ్లవెంబడి ఆనందభాష్పాలు రాలుస్తూ ఆత్రుతను అనుచుకోలేక 'బావా!' అని చెంతనవెళ్ళి కూర్చుంది.

వేణు కళ్లు తెరిచేడు. ఎట్ట ఎదురుగా, మొట్టమొదటిగా చూచింది రాధనే. నేత్రాలనిండా నీళ్లు తిరిగేయి. పిచ్చిగా చిరునవ్వు నవ్వి, పెదిమి విరిచేడు. అవును. నిజమే. తను రాధకు అన్యాయం చేస్తున్నాడు. తను నిండు హృదయంతో ప్రేమించినరాధను విడచి, దూర దూర తీరాలకు వెళ్ళిపోతున్నాడు. రాధ-తను కలసికట్టిన అందాలమేడను తనచేతులతో తనే క్రుంగదోస్తున్నాడు. విధి బలీయమని గొణిగేడు, తనకు తెలుసు. తనిక బ్రతకడని. కానీ, అమాయకురాలయిన రాధకు త్రోవ చూపాలి. ఆబాటలో ఆమె విహరించాలి. అప్పుడే తన మనసుకి శాంతి. నిజంగా అప్పుడే శాంతి. ఐతే ఎక్కడ? ఆబాట ఎక్కడ ? ఏదీ ఎంతదూరంలో వుంది? అని వెర్రి వెర్రి చూపులు చూస్తున్న వేణుకి ఎదురుగుండా దైవస్వరూపుడులాగ కనిపించేడు తన ప్రాణానికి ప్రాణమైన స్నేహితుడు. కాదు, తన తోబుట్టువులాంటివాడు. కాదు కాదు. ఒక్కసారి ఆనందరేఖలు మోముపై తాండవించేయి. ఇతనే నారాధకి...నారాధకి...అని లోలోన గొనుగుతూ 'చంద్రం' అని పిలిచేడు.

రాధ ఆశ్చర్యపోయింది. తను 'బావా...' యని నోరారా పిలవగానే గోపాలుని వేణుగానానికి, గోమాతలు తల్లడిల్లునట్లు తనగురించి ఎదురుచూచేవాడు, తన కళ్ళనుండి నీరుగారితే తహతహలాడి, కారణం తెలుసుకొని బుజ్జగించేవాడు. అటువంటిబావ యీనాడు ఇక ఆలోచించలేక పోయింది.

చంద్రం, వేనుకి దగ్గరగావచ్చి తలంచేడు. తనకు ఒకేయొక అభిమానమిత్రుడు. పాపం! విధిని కసితీర యొకసారి తిట్టుకున్నాడు.

పున్నమిచంద్రుడులాగ కళకళలాడే ముఖము నేడు తెల్లటిగడ్డంతో కట్టివుంది. చిరునవ్వులు చిందుతూ, చీకు చింతలేని మోము నేడు యేదో విచారంతో నిండియుంది. యొకరికి ధైర్యంచెప్పిన వేను నేడు అధైర్యుడైనట్లున్నాడు....?

'ఏం వేను పిలిచేవు.'

'చంద్రం నాకో చిన్నసహాయం చెయ్యాలిరా' అనీ కనుబొమ్మలు ముడిచేడు.

'నావల్ల సహాయం అర్ధిస్తే, చిన్నయేమిటి, పెద్దేమిటి, తప్పకుండా ఏదయినా నెరవేరుస్తాను. ఏమిటో చెప్పు వేను' అనీ దగ్గరగా జరిగేడు.

'చెప్తానురా! అందుకే పిలిచేను. కానీ, చెప్పిం తరువాత ఏమంటావో అనీ సందేహిస్తున్నాను.'

'అవిధంగా బాధపడకు వేను. తప్పకుండా నెరవేరుస్తాను. ఏవైనాసరే! ఇప్పుడు చెప్పు వేను.'

'చంద్రం... నా... రాధకి అన్యాయం చేస్తున్నాను రా' అనీ రెండుచేతులతో కళ్ళు మూసుకున్నాడు.

'ఛా... ఏమిటా మాటలు? చూడు వేను, రాధ చాల బాధపడుతున్నది' అనీ రాధనీ చూపించేడు.

'పడుతుందిరా! నీజంగా బాధలు పడుతుంధనే, నేను విచారిస్తున్నాను. అందుకనీ, నీవు యీ ఆపదలో రాధనీ ఆదుకోవాలిరా.'

'ఓ...అందుకా భయపడుతున్నావు. నీకా భయం వద్దు వేను. నేను, రవి, మీ అత్తయ్యగారు యున్నాం. తదుపరి రెండుదినాలుపోతే, నీరాధను నువ్వే చూసుకుంటావుగా' అని చిన్న చిరునవ్వు విసిరిన చంద్రం, వేను మాటలలోని గూఢార్ధాలను గ్రహించలేకపోయేడు.

అంత విచారంలోని, చంద్రంచెప్పినమాటలకు కోపం వచ్చి 'చంద్రం' అని యొక్కసారి అరిచేడు. ఆ అరుపుకి అందరురూ జడిసి దగ్గరగా వచ్చారు. కానీ వేను నేత్రాలు చంద్రాన్ని కేంద్రీకరించియున్నాయి.

'ఒరేయ్ చంద్రం నీవు రాధను నీదానిగా చేసుకోవాలిరా' అని గుండెపట్టుకొని కొంతసేపు బాధతో ఉక్కిరి బిక్కిరయ్యేడు.

ఆసమయంలో రాధకు తన్ను ఎవరో పాతాళంలోకి తోసినట్లు అయింది. కలలోకూడ తలవనితలంపు ఏదురయింది. వేనుమాటలు తిరిగి, తిరిగి యీటిలై గుండెను గుచ్చుతున్నాయి. అదేసమయంలో రాజ్యలక్ష్మికి, రవికి, చంద్రానికి వేను ఏమిటి చెప్పుతున్నది అర్ధంకాక తెల్లబోయేరు. కానీ, చంద్రం తనకు తనే గ్రహించుకొని శాంతంగా,

'ఏమిట్రా వేను, నీమాటలు? రాధ ఏమనుకుంటుందో నైనా ఆలోచించావా? పోనీ ఆమెమనస్సయినా గ్రహించేవా? ఇంతకీ నీవు మతియుండి మాటలాడుతున్నావా? లేక మతిచెలించి...అని మాటలను విసురుతున్న చంద్రం యొక్కసారిగా ఆగిపోయేడు. ప్రియమిత్రుని కళ్ళనుండి ఏకధారగా ప్రవహిస్తుంది నీటిదార.

అప్పుడే వేను రాధను సంజ్ఞచేసి, దగ్గరగా పిలిచేడు.

'రాధా నువ్వేనా చెప్పు...

'రాధా ఇక నాబ్రతుకుమీద నాకు ఆ... అన్న వేను నోటిని రాధ చేతితో మూసింది. చేతిని మెల్లిగా తొలగించి 'పిచ్చి, రాధ, నానోటిని మూయగలవు గాని, నా ఆత్మజ్యోతిని వెలిగించలేవు రాధ, వెలిగించలేవు. నన్ను నీ మనసారా క్షమించురాధా నేను నీకు తీరని అన్యాయం చేస్తున్నాను. నాపాపానికి ప్రాయశ్చిత్తం లేదు రాధ. కాని ఒక్కటి నిన్ను కోరుకుంటున్నాను. ఇది నాస్వార్ధమే అనుకో. అయిన యిది యొకరిజీవితానికి పువ్వులబాట. అప్పుడే నామనస్సుకి శాంతి. రాధకు శాంతి. ఆఖరిక్షణంలో నాకోరిక మన్నించురాధ. రాధ, నామంచి రాధవుకదూ! అని ఆత్రుతతో నిండిన వెఱ్ఱి చూపులను ప్రస్ఫుటకరించేడు.

వేను యన్నమాటలను భరించలేక పోయింది రాధ. ఎంత ఆలోచించినా వేనుకి ఏవిధంగా జవాబుచెప్పాలో తెలియలేదు. వేను ఆత్రుత చూస్తూవుంటే తనకి మతిపోతున్నట్లయింది. తుదకు, దైవంమీద భారంవేసి, తన జీవితంలో బావగురించి యేమియు నెరవేర్చలేనట్లు తలంచి తుదకు యీకోరికేనా నెరవేర్చాలని, ఒప్పుకుంటున్నట్లు వేనుచేతిలో చేయి వేసింది.

వేను ముఖంమీద ఆనందరేఖలు యొక్కసారిగా ఫులుముకున్నాయి. హృదయంనిండా ఆనందం కట్టలు త్రెంచుకొని ప్రవహిస్తున్నది. ఎన్నడు తన జీవితంలో

'సురేష్, అమ్మా నన్నువిడచి పరలోకానికి వెళ్ళిపోయేవా? నీవు బ్రతికినన్నాళ్ళు కష్టాలే అనుభవించేవు.

అమ్మా, నీవు నాకు అమ్మవని ఇన్నాళ్ళవరకు తెలియదు. ఇప్పుడే తెలిసిందమ్మా. కానీ ఏంలాభం. నేను నిజం తెలిసికొనేలోపలే నీవు ఏదో తెలియని దూర తీరాలకు వెళ్లిపోయేవు. అయ్యో! నేనెంత పాపాత్ముడనమ్మా. నీ చల్లనిప్రేమను పొందలేకపోయేను. అయినా నువ్వు యిలాంటి కసాయివాళ్ళకు నన్ను ఎందుకిచ్చేవమ్మా. వాళ్లు తమ స్వార్థం చూసుకున్నారు. నీవు నన్ను విడువలేక, విడువలేక నాసుఖంకోసం వాళ్ళకు నన్ను ఇచ్చేశావు. ఆ విశ్వాసమైనా లేకుండా వారు నీవు ముష్టి ఎత్తుకుంటూవుంటే ముష్టయినా వెయ్యకుండా కసిరికొట్టేశేవారే. వారే హృదయంగలవారైతే పనిమనిషిగానైనా నిన్ను వుంచుకొందురు. వారికి హృదయం లేదమ్మా. నీవు రోజూ నన్ను చూచుటకొరకే మాయింటికి ఆవేళలో ముష్టికి వచ్చేదానవని ఇప్పుడే తెల్సుకున్నాను. అమ్మా మాతృప్రేమ మించినని యీప్రపంచంలో ఏదీ లేదు. దానికి వెలకట్టలేము. తల్లిలోని ఆత్మీయత, మమకారము ఏ త్యాగానికైనా దారితీస్తుంది. అమ్మా అని నిన్ను పిల్చుకునేయోగ్యత నాకు లేదు అంటూ దుఃఖించసాగేడు.

'బాబూ! నన్ను క్షమించుబాబు. ఆవిడ నీకు అమ్మయని తెలిస్తే నీవెక్కడ నాకు దూరమౌతావోనని నాలోనిమమత, అనురాగం నన్ను చెప్పకుండా బంధించివేసినై. నీవులేనిదే నేను బ్రతకలేను బాబు. ఇంతే ఇంతకన్నా ఆమెపై నాకేదురుద్దేశము లేదుబాబూ, నన్ను నమ్ము.'

'అవును బాబూ! అమ్మచెప్పినదే నిజంబాబు.'

'ఆవిడ నాకు అమ్మయని తెలిసినంతమాత్రాన నీకు నేను దూరమైపోతానా అమ్మా. కన్నది ఆవిడ. పెంచినది నువ్వు. ఇద్దరిని సమానంగా చూసుకొందునే. ఎందుకిలా మమ్మల్ని విడదీసేవు.'

లక్ష్మికి దుఃఖము ఉబికిరాగా మరేమీ సమాధానము చెప్పలేకపోయింది.

అమ్మా నేను డాక్టర్నయివుండికూడ నిన్ను దక్కించుకోలేకపోయేను. నన్ను కన్నందుకు నీఋణం తీర్చుకోలేక పోయేనమ్మా. నిన్ను దక్కించుకోలేని నా డాక్టరువృత్తి నాకెందుకమ్మా. రిజైన్ ఇచ్చేస్తాను. మరి ఆవృత్తి చేయను అంటూ పిచ్చిగా వాగసాగేడు.

'బాబూ! నీవు రాజీనామా ఇచ్చినంతమాత్రాన మీ అమ్మ ఆత్మ శాంతిస్తుందనుకున్నావా? నీకు మానవులకు సేవచేసి వారిచేత మన్ననలమ పొందినప్పుడే మీఅమ్మ ఆత్మకు శాంతి. కనుక నీవు మీఅమ్మపేరున ఒక డిస్పెన్సరి తెరచి ఉచితంగా అందరికి సేవచేయి. ఆసేవచేయుటలో ఆనందము, పరమార్థము ఉన్నాయి బాబూ' అని నచ్చచెప్పేడు రాజశేఖరం.

సురేష్ తల్లి దహనక్రియలు తానే స్వయంగా జరిపించి, ఆమరునాడే 'శాంతా డిస్పెన్సరి' అను పేరుతో ఒక ఆస్పిటల్‌ను ఓపెన్ చేసేడు.

(9వ పేజీ తరువాయి)

'నమస్కారమండీ!' అన్నాడు రాజా వినయంగా చేతులు జోడిస్తూ.

'చూడండి నాన్నా! ఆనాడు మీతో చెప్పానుగా ఇతన్నిగురించి. అతతే ఇతను. పేరు 'రాజా' అంది మణి.

'అలాగా! రానాయనా! ఇలావచ్చికూర్చో' అన్నారు ప్రకాశరావుగారు.

రాజా విజయసంపద ఆయన్నెక్కువ ఆకర్షించింది ఆనాటినుండి రాజా, నాగమణిలను చూస్తుంటే ప్రకాశరావుగారికి మనస్సులో ఒక కోరిక వుదయించింది. దాని ప్రకారం నడుచుకుందామని నిర్ణయించుకున్నారు. ఒక రోజు నాగమణి గదిలో ఏదో వెదుకుతూ ఒక పుస్తకం తెరిచారు, అందులో రాజా ఫోటో ఒకటి చిరునవ్వులు చిందిస్తూ కన్పించింది. ఇంకేం? వెదుకబోయిన తీగె కాళ్ళకే చుట్టుకుందన్నట్లు, ఫర్వాలేదు. నిశ్చింతగా నిద్రపోవచ్చునుకొని, యధాప్రకారం ఫోటో అందులో వుంచేశారు. —(సశేషం)

(24వ పేజీ తరువాయి)

అనుభవించని సంతోషం ఆనాడు అనుభవిస్తున్నాడు. శరీరంలోని కోల్పోయినశక్తిని యొక్కసారిగా పొందినట్లు భావించేడు. జయాన్ని సూచిస్తూ ఎక్కడో జయగంటలు మ్రోగుతున్నాయి. అమితానందంతోయున్న తన కళ్లు యొక్కసారిగా చమర్చేయి.

'రాధ ..చంద్రం చేతులు కలిపేడు. భగవంతుని ధ్యానిస్తూ అత్తవేపు చూసేడు, అత్తకళ్ళనుండి నీళ్ళు కారేయి.

ఆనీళ్ళకి చిహ్నం ఏమిటి? అదే ఆనందబాష్పాలని తలంచేడు. వేను రవివేపుచూసి చిన్న చిరునవ్వు నవ్వాడు. తిరిగి దంపతులవైపుచూసి మనసారా దీవించేడు. అమితోత్సాహంతో యూగిసలాడుతున్న హృదయంలో

Edited and Published by A. N. Ragavachar, No. 6-B. Murugesamudali Street, Madras-1
Printed by R. Bakthavachalu Bharathamatha Press No. 39, Anderson St, Madras-1